RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి192 పేజీలు 04సోమవారం29డిసెంబర్2025



## రైతుబంధు పోయి రాబందు పాలన

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో రైతుబంధు పాలన పోయి.. రాబందుల పాలన వచ్చిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణలో రైతుల పరిస్థితి చూస్తే బాధకలుగుతున్నదని, యూరియా కోసం అన్నదాతలు అధికారుల కాళ్లు పట్టుకునే దుస్థితికి ఈ ప్రభుత్వం దిగజార్చిందని మండిపడ్డారు. చలిలో గంటల తరబడి లైన్‌లో నిలబడే పరిస్థితి మళ్లీ వచ్చిందని వాపోయారు. 'ఆనాటి రోజులు తెస్తామంటే ఏదో అనుకున్నం.. నిజంగానే పాత రోజులు వచ్చినయ్. ఎరువుల కోసం లైన్‌లో చెప్పులు కనబడుతున్నయ్. యూరి యా దుకాణాల వద్ద రైతుల బారులు కనబడుతున్నయ్' అని దుయ్యబట్టారు



## తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నేటి నుంచి ఐదు రోజుల పాటు జరగనున్నాయి. ఈ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రధానంగా చర్చ జరగనుంది. నీటి ప్రాజెక్టుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలపై రేవంత్ ప్రభుత్వం చర్చకు సిద్ధమైంది. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టంపై దృష్టి సారించనుంది


## పేదల పథకాలను తొలగిస్తున్న బీజేపీ

మన సాక్షి గొంతుక డెస్క్ పట్టణ ప్రాంతాలకు సైతం ఉపాధి హామీ పథకాన్ని విస్తరిస్తామని ఎన్నికల అజెండాలో ప్రకటించిన బీజేపీఅసలు పథకాన్నే ఎత్తేయడానికి గాంధీ పేరు మార్చేసి కుట్రలు చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ దుయ్యబట్టారు. పేదలకు ఉపాధి కల్పించే ప్రధాన లక్ష్యంతో 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు.





## రాముడి ఆదర్శాలే మనకు మార్గదర్శకం

మన సాక్షి గొంతుక డెస్క్ బాలరాముడి దర్శనం అనంతరం చంద్రబాబు నాయుడు తన మనసులోని భావాలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. రామమందిర సందర్శనం తనకు ఎనలేని ప్రశాంతతను, ఆధ్యాత్మిక శక్తిని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ పవిత్ర క్షేత్రాన్ని మరోసారి సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు



## నిధుల కోసం చెయ్యి చాచే పరిస్థితి పోవాలి



మన సాక్షి గొంతుక డెస్క్ ఇప్పుడున్న వ్యవస్థలోనిధుల కోసం సర్పంచ్ లు చెయ్యి చాచే పరిస్థితి ఉందన్నారు. అటువంటి పరిస్థితి పోవాలని కోదండరెడ్డి ఆకాంక్షించారు.గ్రామ పంచాయతీల వ్యవస్థ బాధాకరంగా ఉంది. నిధుల కోసం సర్పంచ్ లో చేయి చాచే పరిస్థితి వచ్చింది. అటువంటి విధానం ఉండొద్దు.

## సినిమాలకుదళపతివీడ్కోలు



మన సాక్షి గొంతుక డెస్క్ వేదికపై అభిమానులనుద్దేశించి విజయ్ ఎంతో ఎమోషనల్ గా మాట్లాడారు. అతడు స్పీచ్ ఇస్తున్నంతసేపూ ఫ్యాన్స్ పూనకాలు వచ్చినట్టు ఊగిపోయారు. ఎంతో మదనపడ్డారు. తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. హృదయ విదారకంగా బాధపడ్డారు. అందుకు సంబంధించిన క్లిప్స్ ఇప్పుడు సోషల్ మీడియాల్లో వైరల్ గా మారుతున్నాయి. అంతేకాదు.. ఈ వేదికపై విజయ్ కూడా తన భావోద్వేగాలను ఆపుకోలేకపోయారు. అతడు తీవ్ర ఉద్వేగానికి గురయ్యాడు. నా అభిమానులు నా కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేశారు.. ఇప్పుడు నేను వారి కోసం సినిమాలను వదులుకుంటున్నాను! అని ఆయన అన్నారు. దళపతి అత్యంత భావోద్వేగభరితమైన వీడ్కోలు సందేశాలలో ఇది ఒకటి అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## స్పందించకపోతే నిలదీస్తాం



మన సాక్షి గొంతుక డెస్క్ ఓటు హక్కు ఉన్న ప్రజలను పట్టించుకోలేదంటే ఎర్రవెల్లి వాసులు మనుషులు కాదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయాన్ని నేను చాలా సీరియస్‌గా తీసుకుంటున్నా.. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ వరకు కూడా ఈ అంశాన్ని తీసుకెళ్తా అని హామీ ఇచ్చారు. ఇంతకన్నా అద్భుతంగా ప్రజాస్వామ్యంలో ఎవరైనా నిరసన తెలుపగలరా? అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ వచ్చి ఇక్కడ పరిస్థితిని పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఒకటి రెండు రోజుల్లో స్పందించకపోతే ఇరిగేషన్ మంత్రి, ముఖ్యమంత్రిని కూడా నిలదీద్దాం.. అని అన్నారు. ఎర్రవెల్లి గ్రామం, ఎర్రవెల్లి తాండ ప్రజలు చేస్తున్న పోరాటానికి మీ సోదరిగా నా మద్దతు ఉంటుంది.. అని కవిత భరోసా ఇచ్చారు.

### బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ధర్నాలను

# జయప్రదం చేయండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 28 హైదరాబాద్ రానున్న మునిసిపల్ మరియు ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు ఆయన మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో జిల్లా స్థాయి ముఖ్య నేతల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అటు కాంగ్రెస్ ఇటు బిజెపి రెండు పార్టీలు కూడా తీవ్రంగా బీసీలను మోసం చేశాయని, అయినప్పటికీ బీసీలు స్థానిక సంస్థలో 50 శాతం సీట్లు గెలిచి బీసీ సత్తా చాటారని, అయినప్పటికీ చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ ఇంకా సజీవంగానే ఉన్నదని,, రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి కాంగ్రెస్ పార్టీ తన నిబద్ధతను చాటుకోవాలనిబిజెపి కూడా బీసీ బిల్లుకు రాజ్యాంగ హోదా కల్పించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.ఈ డిమాండ్ పట్ల బీసీ హక్కుల సాధన సమితి గత దశాబ్ద కాలంగా రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, అందుకు తమ పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామన్నవి, ఈనెల 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలు మరియు ఆర్డీవో కార్యాలయాల ముందు బీసీ రిజర్వేషన్ సాధన కొరకై ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశానికి సంఘం బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చిలకరాజు శ్రీను సైదాఖాసిం మాడుగుల శ్రీనివాస్ నరేందర్ నాయుడు కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి రోడ్డు మీదికి వస్తే కఠిన చర్యలు

### మందమరి ఎస్సై రాజశేఖర్ హెచ్చరిక



మన సాక్షి గొంతుక న్యూస్ మందమర్రిడిసెంబర్ 31 నాడు రాత్రి మద్యం తాగి వాహనాల మీద ప్రయాణం చేస్తూ పోలీసులకు దొరికితే కఠిన చర్యలు తీసుకుంటామని మందమరి ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు న్యూ ఇయర్ వేడుకలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు రోడ్లపై మద్యం తాగడం, డీజే లు పెట్టుకొని డాన్స్ చేయడం, ఇతరులకు ఇబ్బంది కలిగించడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు డిసెంబర్ 31 రాత్రి మందమర్రి పట్టణంలో శాంతి భద్రతలకు విగతం కలగకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తుందన్నారు యువత ఉత్సాహం పేరుతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఆయన కోరారు జీవితం చాలా విలువైనదని ఒక 31 రాత్రి తోనే ఈ యొక్క జీవితానికి ముగింపు పలకొద్దని జీవితం విలువ తెలుసుకొని యువత మేధాలాలని అన్నారు

### మధిర సర్వతోముఖాభివృద్ధికి పటిష్ట కార్యాచరణ.....

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

జీం2 పద్ధతిలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించి అందజేస్తాంఅంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ద్వారా యువతకు పోటీ పరీక్షలపై నాణ్యమైన శిక్షణమధిర మున్సిపాలిటి కార్యాలయ భవన నిర్మాణపనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం









మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర పట్టణ సర్వతోముఖాభివృద్ధికి పటిష్ట కార్యాచరణతో వేగవంతంగా పనులు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక, ప్రణాళిక,ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సిఎం ఆదివారం మధిర పట్టణంలో 3 కోట్ల అంచనా వ్యయంతో మధిర మున్సిపాలిటి నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందరరేగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో ప్రజలు అల్లాడుతున్న సమయంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 28న ఇదే రోజు బొంబాయిలో 86 మంది సభ్యులతో ఆవిరవించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంగ్రెస్ ఆవిరావే దినోత్సవం నాడు మధిర పట్టణ ప్రజలకు పౌర సేవలు అందించే మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి నేడు భూమిపూజ చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.పట్టణ ప్రజల అవసరాలను తీర్చేందుకు స్థానిక మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు అధికారులు పని చేయాలని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన అనేక యోధులకు మధిర ప్రాంతం ఆశ్రయం కల్పించిందని అన్నారు. ఆనాడు వందే మాతరం గీతాన్ని బహిష్కరిస్తే సవాల్ విసిరి నిజాం పోలీసులకు ధీటుగా నిలబడి మధిర ప్రాంతంలో మూడు రంగుల జాతీయ జెండాను మహా యోధులు సర్దార్ జమలాపురం కేశవరావు ఎగుర వేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. గ్రంథాలయ ఉద్యమం,ఆంధ్ర మహా సభల ఉద్యమానికి మధిర పట్టణం కేంద్రంగా నిలిచిందని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ రాష్టానికి జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా, అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ యాక్షన్ ఫలితంగా సెప్టెంబర్ 17 1948న స్వేచ్ఛావాయువులు లభించాయని అన్నారు.మధిర నగర విస్తరణ కోసం ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు తయారు చేస్తున్నామని,దీని నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కోసం నిధులు కేటాయించామని డిప్యూటీ సీఎం తెలిపారు.పట్టణంలో పటిష్టత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులలో నాణ్యత లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత తవ్విన రోడ్ల పునరుద్ధరణ చేస్తామని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను కలెక్టర్ రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని తెలిపారు. పట్టణం లో వర్షపు నీరు రోడ్లపై నిల్వకుండా ఉండాలంటే వరద నీటి కాల్వలను ప్రత్యేకంగా డిజైన్ చేసి కట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో పట్టణంలో నూతన ఇండ్లు కాలనీల నిర్మాణానికి అనుమతులు ఇచ్చే సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు.భారీ వర్షాల సమయంలో విద్యుత్ అంతరాయం రాకుండా ఉండేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఇల్లు లేని పట్టణంలోనీ నిరుపేదల కోసం జీం2 పద్ధతిలో ఇండ్లు నిర్మించి పేదలకు అందజేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర పట్టణంలో వెటర్నరీ హాస్పిటల్ భవనంలో ప్రస్తుతం కోర్టు నడుస్తుందని తెలిసి,దీనిని పరిశీలించి వెంటనే ప్రత్యేక భవన మంజూరు చేశామని ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని అన్నారు. మధిర మార్కెట్ యార్డులో కూడా అవసరమైన సంస్కరణలు చేపట్టామని, చుట్టుపక్కల గ్రామాల రైతులు పండించే కూరగాయలు, పప్పు దినుసులు,ఇతర పంటలు విక్రయించేందుకు ప్రత్యేకంగా రైతు బజార్ పున:రుద్ధరిస్తున్నామని అన్నారు.పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు విద్య చాలా కీలకమని మధిర పట్టణంలో డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల,హై స్కూల్ భవనాలను ప్రత్యేకంగా మంజూరు చేసామని అన్నారు. నైపుణ్యతతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని గమనించి మధిర పట్టణంలో ఐటిఐ,ఏటిసీ సెంటర్ ను మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.ప్రభుత్వ నియామకాల కోసం సిద్ధమవుతున్న యువత కోసం ప్రతి శాసనసభ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను మంజూరు చేస్తున్నామని అన్నారు.హైదరాబాద్ నుంచి మంచి నైపుణ్యం కలిగిత ఎవరైనా పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే ప్రభుత్వం సంపూర? సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.పట్టణంలో ఉన్న మహిళా సంఘాలకు కూడా మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, మహిళలు వ్యాపార రంగంలో చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు.మధిర పట్టణం సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు అవుతుందని,ఏపీ రాజధాని కూడా మనకు సమీపంలోనే ఉందని,రైల్వే ట్రాక్ కూడా అందుబాటులో ఉండటంతో పరిశ్రమల అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందని,దీనిని రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ధికి వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న మధిర పట్టణంలో ప్రజలకు మరింత మెరుగ్గా పురపాలక సేవలు అందించేందుకు మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మిస్తున్నామని ఇందులో మున్సిపల్ చైర్మన్ చాంబర్,కౌన్సిల్ సమావేశాలకు ఒక హాల్, మున్సిపల్ కమీషనర్, వివిధ విభాగాల సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లతో పురపాలక కార్యాలయం డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు.పురపాలక కార్యాలయ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. మధిర పట్టణంలో మౌళిక వసతుల కల్పనపై డిప్యూటీ సీఎం ప్రత్యేక దృష్టి సారించారని,పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్ ను మంజూరు చేశారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్, ఎంపీడివో,ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### మనకు హక్కులను కల్పించిన

# దేవుడు అంబేద్కర్



**జగిత్యాల జిల్లా డిసెంబర్** 28 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్, ఆధ్వర్యంలో గౌరవ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నారు ముఖ్య అతిధిగా గొల్లపెల్లి నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు.ఈ సందరరేగా.చిర్ర దిలీప్ న్యాయవాది మాట్లాడుతూ కుల,మత,జాతి, లింగ వివక్షకు తావులేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ అని చిర్ర దిలీప్ న్యాయంవాది కొనియాడారు.ఆర్థికాంశాల కంటే సామాజికమైన అంశాలే వెనకబాటుతనానికి కారణాలుగా ఉంటున్నాయని గ్రహించిన మేధావి అని తెలిపారు. ప్రపంచంలో అత్యుత్తమమైనది మన దేశ రాజ్యాంగం. సమసమాజాన్ని స్థాపించాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారు. వెనకబడిన పేద,బడుగు బలహీన వర్గాలు, ఆత్మన్యూనత పారదోలి విద్యతో పాటు అభివృద్ధిలో సమాన అవకాశాలు కల్పించాలన్న అంబేద్కర్ సత్సంకల్పం పాలక వర్గాలకు దిక్సూచిలా ఉందిఅని తెలిపారు. కార్యక్రమంలో కచ్చు కొమురయ్య,కొండ్ర తిరుపతి అధ్యాపకులు,నక్క విజయ్,శాలి వాహన కుమ్మరి సంఘం మండలం అధ్యక్షులు సిరికొండ తిరుపతి,చిర్ర దిలీప్ నాయవాది,ఎలగందుల లక్ష్మణ్,ఎనగందుల గంగాధర్, ఎలగందుల శ్రీనివాస్,ఎలగందుల శేఖర్, ఎనగందుల రాజు,వెంకటేష్ తిరుమలేష్ కుల సంఘ సభ్యులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి సర్పంచ్ ల ఫోరం అధ్యక్ష పదవి కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మధ్య రాజుకుంటున్న వైరం

**ఇరు పార్టీల నూతన సర్పంచులు జోరుగా పార్టీ ఫిరాయింపులు 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఫోరం ఒక ప్రాతినిధ్య సంస్థ మాత్రమే పంచాయతీ రాజ్ పరిధిలో పనిచేస్తుంది కోరమ్ ను విస్మరిస్తున్న నూతన సర్పంచులు ఇరు పార్టీల నాయకులు**

**పెంచిన జోరు ఐక్యత లేని ప్రధాన పార్టీ నాయకులు సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవికి ఎవరికి వారే యమునా తీరే**

**రోజు రోజు ఉత్కంఠకు తెరలేపుతున్న నాయకులు అయోమయంలో ఇండిపెండెంట్ గా గెలిచిన నూతన సర్పంచులు**







**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 28** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచుల వెల్దుర్తి సర్పంచ్ ఫోరం అధ్యక్ష పదవి కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల మధ్య రాజకీయ వివాదాస్పదంగా రాజుకుంటున్న వైరం గత వారం రోజులుగా మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్ష పదవి కోసం కాంగ్రెస్‌బిఆర్ఎస్ పార్టీలు హోరాహోరీన పార్టీల సర్పంచులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు కానీ అన్ని పార్టీల నూతనంగా గెలిచిన సర్పంచుల సమన్వయంతో జరగకుండా ఏ పార్టీ వారు ఆ పార్టీ సర్పంచును ఫోరం అధ్యక్ష పదవి కి ఏకగ్రీవం చేయడం అనేది పార్టీల నూతన సర్పంచులు నాయకులు సమాలోచన చేయాల్సిన అవసరం అందరికీ ఉంది వివిధ పార్టీల నాయకులు ఫోరం అధ్యక్ష పదవి కోసం ప్రెస్టేజ్ సవాల్ గా తీసుకొని ఫోరం అధ్యక్ష పదవి కోసం కొలిక్కి రాకుండా రోజురోజుకు జిల్లాలో ఈ అంశం పెద్ద రాజకీయ దుమారం అవుతుంది 23 గ్రామాల నూతన సర్పంచ్ల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా కూటమిని ఏర్పరచుకున్నప్పుడు మాత్రమే ఫోరం అధ్యక్ష పదవికి తెరపడుతుంది ఫోరం పదవికి రాజ్యాంగ హోదా లేదు మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవికి రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక హోదా లేదు ఏదో ఒక అసోసియేషన్ లాంటిది దీని కార్యకలాపాలు పంచాయతీరాజ్ చట్టాలకు లోబడి పని చేస్తాయి ఫోరం అధ్యక్షుడు తన పరిధిలోని సర్పంచుల తరపున ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతారు కానీ తనకంటూ ప్రత్యేక అధికారాలు ఉండవు. ఆయన నిర?యాలు ఫోరం సభ్యుల ఆమోదంపై ఆధారపడి ఉంటాయి ఇరు పార్టీల నూతన సర్పంచులు జోరుగా పార్టీ ఫిరాయింపులు మండలంలోని వివిధ గ్రామాల నూతన సర్పంచులు పార్టీల యొక్క జెండా ఎజెండాలను సిద్ధాంతాలను భావజాలను పక్కనపెట్టి గెలిపించిన గ్రామ ప్రజల ను సైతం పట్టించుకోకుండా నూతన గ్రామ సర్పంచులు స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే అధికారం వచ్చేవరకు మాత్రమే ప్రజాసేవ గ్రామ అభివ ృద్ధి నినాదాలతో విస్త ృత ప్రచారం చేస్తూ ఎట్టకేలకు పదవులు దక్కించుకుంటున్నారు కానీ ఆయా సమయాల్లో రాజకీయ విలువలు తుంగలో తొక్కేస్తున్నారు 24 గంటల్లోనే రెండు పార్టీల కండువాలు మార్చిన నూతన సర్పంచుల వైఖరికి నిదర్శనం 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఫోరం ఒక ప్రాతినిధ్య సంస్థ మాత్రమే పంచాయతీ రాజ్ పరిధిలో పనిచేస్తుంది మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్ష పదవికి ప్రత్యేక రాజ్యాంగపరమైన హోదా అధికారాలు ఉండవు ఈ ఫోరం యొక్క ప్రధాన ధ్యేయం వివిధ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించుకోవడం సర్పంచ్ హక్కులను కాపాడుకోవడం భారత రాజ్యాంగంలోని 73వ రాజ్యాంగ సవరణ పంచాయతీరాజ్ వ్యవస్థను బలపరిచినప్పటికీ మండల సర్పంచ్ ల ఫోరం అనేది సర్పంచులు ఏర్పాటుకు చేసుకున్న ఒక ప్రాతినిధ్య సంస్థ మాత్రమే దానికి స్వతంత్రంగా రాజ్యాంగ అధికారం లేదు కానీ పంచాయతీరాజ్ చట్టాలలో పరిధిలో విధులు నిర్వహిస్తుంది కోరమ్ విస్మరిస్తున్న నూతన సర్పంచులు వివిధ గ్రామాల నుండి నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు ఫోరం అధ్యక్ష పదవి కోసం సమావేశంలో 1/3 వంతు నూతన సర్పంచులు హాజరై కూటమిగా ఏర్పడి అందరూ కలిసి ఏకగ్రీవంగా అందరి ఆమోదంతో బలపరిచిన భర్తీకి మాత్రమే ఫోరం పదవికి అర్హులు ఫోరం మండల సర్పంచుల తమ ఉమ్మడి ప్రజల కోసం ఏర్పాటు చేసుకున్న సంఘం మాత్రమే ఇది ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించడం నువ్వు డబ్బులు దీరె ప్రణాళికలు సలహాలు ఇవ్వడం లాంటివి చేస్తుంది ఇరు పార్టీల నాయకులు పెంచిన జోరు మండలంలో వివిధ గ్రామపంచాయతీ నుండి నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు టిఆర్ఎస్ పార్టీకి సర్పంచ్ ల మెజార్టీ సంఖ్య ఎక్కువ ఉండటం వలన ఫోరం అధ్యక్ష పదవి కోసం వివిధ పార్టీల సర్పంచుల ఆమోదం లేకుండా ఫోరం అధ్యక్ష పదవిలో స్వతంత్రంగా మన పార్టీ చరిష్మా నెగ్గించుకోవాలని ధోరణిలో వెళుతున్న పార్టీల పయనం కొలిక్కిరాని ఫోరం అధ్యక్ష పదవి కోసం ఎన్నో మలుపులు తిరుగుతున్న పరిష్కారం లేని వితండవాదాలకు దారి తీసే పరిణామాలు కనబడుతున్నాయి ఐక్యత లేని ప్రధాన పార్టీ ల నాయకులు నూతన సర్పంచులు మండలంలో నూతన గ్రామ సర్పంచులు ప్రజా ఆశీర్వాదంతో ఎన్నుకోబడినప్పటికీ వివిధ పార్టీల మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో 23 గ్రామాల సర్పంచులు హాజరై ఏకగ్రీవంగా బలపరిచిన నూతన సర్పంచ్ కి ఫోరం పదవి దక్కుతుంది దురద ృష్టవశత్తు పార్టీల నాయకులు సర్పంచుల ధోరణి గమ్యస్థానాలు వేరువేరుగా కనబడుతున్నాయి రోజురోజుకు ఉత్కంఠకు తెర లేపుతున్న నాయకులు సర్పంచులు మండలంలో ఫోరం అధ్యక్ష పదవి కోసం వివిధ పార్టీల నుండి నూతన సర్పంచుల అభిప్రాయం మేరకే జరుగుతుంది కానీ పార్టీల పోకడలను నియంత ృత్వ ధోరణితో ద్వారా సాధించడం అనేది కష్టతరం అవుతుంది ఐకమత్యమే మహాబలం నానుడితో వెళ్లాల్సిన అవసరం నూతన సర్పంచులకు ఎంతైనా ఉంది అయోమయంలో ఇండిపెండెంట్ గా గెలిచిన నూతన సర్పంచులు మండలంలో వివిధ గ్రామాల నుండి స్వతంత్ర అభ్యర్థులు గా గెలిచిన నూతన సర్పంచులు ఇరు పార్టీలకు కోరం మద్దతు కోసం అభిప్రాయం తెలియజేయాల్సిన అవసరం ఉంటుంది ఏ పార్టీకి మద్దతు తెలుపాలో అగమ్య గోచరంగా కనిపిస్తున్న వివిధ పార్టీల పనితీరు గ్రామాల్లో ప్రజా సమస్యలను విస్మరించి ఫోరం అధ్యక్ష పదవి కోసం పలుమార్లు ప్రయత్నించిన కొలిక్కిరాని వితండవాదం అన్ని పార్టీల నూతన సర్పంచులు మండల అధ్యక్షులు అందరి అభిప్రాయం మేరకు మాత్రమే గ్రామ అభివ ృద్ధికి దిక్సూచిక ఉండాల్సిన సర్పంచులే దిక్కుతోచని ఆవేశపూరిత నిర?యాలతో పోరు పదవికి పరిష్కారానికి తెర దింపలేకపోతున్నారు

## సింగరేణి భవన్ లో ఐఎన్టీయుసి మీటింగ్ పెట్టడాన్ని దుర్మార్గమైన చర్య.




**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** సంస్థ ను, కార్మికుల కు అవమానం సి అండ్ ఎండి కుర్చీలో కూర్చుని అగౌరవ పరిచిన జనక్ ప్రసాద్.ఐఎన్టీయుసి మీటింగ్ కోసం సింగరేణి భవన్ ను అనుమతి ఇచ్చిన అధికారుల పై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్.ఏఐటియుసి ఉప ప్రధాన ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు సింగరేణి భవన్ లో ఐఎన్టీయుసి యూనియన్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య అని, ఐఎన్టీయుసి సమావేశం ఏర్పాటు కోసం సింగరేణి భవన్ ను అనుమతి ఇచ్చిన అధికారుల పై యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ 135 ఏండ్ల సింగరేణి చరిత్ర లో ఏ యూనియన్ సింగరేణి భవన్ లో సమావేశాలు పెట్టిన సందరాలు లేవని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అండ చూసుకుని ఐఎన్టీయుసి నాయకులు జనక్ ప్రసాద్ వారి కార్యకర్తల సమావేశం ఏర్పాటు కోసం సింగరేణి భవన్ ను అక్రమంగా వాడుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ఇది సింగరేణి కంపేనీ ని, కార్మికుల ను మరియు సి అండ్ ఎండి ని అవమానపరిచి , అగౌరవ పరిచారని వారు పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పై సమీక్ష నిర్వహించేందుకు సింగరేణి భవన్ లో జరిగిన ఐఎన్టీయుసి కార్యకర్తల సమావేశంలో సి అండ్ ఎండి కుర్చీలో జనక్ ప్రసాద్ కూర్చొని సమీక్ష నిర్వహించడాన్ని అధికార అహంకారం మని దీని పై కార్మిక వర్గం కన్నెర్ర చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఐఎన్టీయుసి కి సమావేశం ఏర్పాటు కోసం సింగరేణి భవన్ ను అనుమతి ఇచ్చిన అధికారుల పై యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా డిసెంబర్ 26 న సింగరేణి కార్మికులకు చెందిన సమస్యల పరిష్కారం కోసం డైరెక్టర్ ఫా తో మాట్లాడి మెప్పించడం జరిగిందని ముఖ్యంగా రిటైర్ ఉద్యోగులకు క్వార్టర్ ఖాళీ తో సంబంధం లేకుండా 34 శాతం లాభాల్లో వాటా మరియు దీపావళి బోనస్ చెల్లిస్తారని, మైనింగ్ స్టాప్ కు అన్ ఫిట్ ఐన వారికి సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు అంగీకరించారని, ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో విధులకు హాజరు ఐన సింగరేణి ఉద్యోగులకు ఓ.డి ఇచ్చేందుకు అంగీకరించారని తెలిపారు. మిగతా కార్మిక సమస్యల పరిష్కారం కోసం జనవరి లో జరిగె స్ట్రక్చర్ కమిటీ సమావేశం లో చర్చించి నిర?యం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందని వారు తెలిపారు. అదేవిధంగా 2026 నూతన సంవత్సరం మరియు సంక్రాంతి సందర్భంగా కార్మిక వర్గానికి ఏఐటియుసి శుభాకాంక్షలు తెలపడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, అర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఉపాధ్యక్షులు మాదన మహేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, నాయకులు బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, బలుసు రవి, చెప్యాల భాస్కర్, నాయిని శంకర్, గుర్రం ప్రభుదాస్ తది

## వనదుర్గమాత ఆలయ పరిసర ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన అదనపు ఎస్పి మహేందర్





**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 28** ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో ప్రతి ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు ఆదివారం పరిశీలించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే రోజుల్లో ప్రత్యేకంగా క్విక్ రెస్పాన్స్ టీమ్ (%ు=%) బందోబస్తును ఏర్పాటు చేస్తూ, జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు నీటి లోతు, ప్రవాహ తీవ్రత తెలియక ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉండటంతో, క్యూఆర్టి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించడం వల్ల ఇటీవల అనేక ప్రమాదాలను నివారించగలిగామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలు, డ్యామ్ సమీపంలోని నీటి ప్రవాహ పరిస్థితులు, భక్తుల రాకపోకలను పరిశీలించిన అదనపు ఎస్పీ గారు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం వనదుర్గామాతను దర్శించుకున్న ఆయన, అధిక రద్దీ రోజుల్లో భక్తుల భద్రతకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి ఒక్కరు సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు

## ముస్త్యాల గ్రామ నూతన సర్పంచ్ కు ఘనంగా సన్మానం....!



**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సుంకరి మహేష్, మరియు ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ ను వారి మిత్రమండలి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నన్ను ఆదరించి నామీద నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముస్త్యాల గ్రామానికి ఎల్లవేళలా వారితో మమేకమై ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ఎల్లవేళల క ృషి చేస్తానని ఆయన అన్నారు. నేను చెప్పిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి మిత్రులు షేక్ జమీల్ హుస్సేన్, కొండ్ర అంజయ్య, కాపుర బోయిన సతీష్, షేక్ గౌస్ పాషా, షేక్ యాకుబ్, షేక్ ఇంతియాజ్, షేక్ తాజాద్దీన్ బాబా, గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బేరపున్నం చందర్,సుందిల్ల రాజు, బొడ్డుపెల్లి రవి, సిద్ధ శేఖర్, సుందిల్ల సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న అధికార పార్టీ వేధింపులు..

మధిరలో ఎమర్జెన్సీని మించిన అరాచకం..బాధితులపైనే అటెంప్ట్ మర్డర్ కేసులా? మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు..

దాడులు,దౌర్జన్యాలతో పాలన సాగిస్తారా? ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌లను గౌరవించాల్సిందే మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద **అశోక్**ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార బలంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని,మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అండ చూసుకుని కాంగ్రెస్ గూండాలు బిఆర్ఎస్ కార్యకర్తలపై రక్తపాతం సృష్టిస్తున్నారని సీనియర్ మాజీ ఎమ్మెల్యే సండ్ర వీరయ్య వీరయ్య,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మండిపడ్డారు. జిల్లాలో జరుగుతున్న దాడులు,పోలీసుల పక్షపాత వైఖరిపై వారు ఆదివారం ఖమ్మం లోని తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో అరాచకాల పర్వం కొనసాగుతోందని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా పోలీసుల తీరుపై ధ్వజమెత్తారు.ప్రధానంగా రామక ృషా?పురంలో బిఆర్ఎస్ ఏజెంట్‌పై దాడి చేసి కాలు విరగ్గొడితే కేసు లేదు కానీ, బాధితులైన బిఆర్ఎస్ కార్యకర్తలపైనే తెల్లవారుజామున ఇళ్లలోకి చొరబడి అక్రమ కేసులు పెట్టడం ఏ రకమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని వారు ప్రశ్నించారు.బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తూ తలలు పగలగొట్టిన కాంగ్రెస్ శ్రేణులు.ముఖ్యంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అండ చూసుకొని ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు.బోనకల్ మండలం ఆళ్లపాడులో గెలిచిన సంతోషంలో ర్యాలీ చేస్తుంటే,కుంకుమ పడిందనే నెపంతో కాంగ్రెస్ గూండాలు బిఆర్ఎస్ కార్యకర్తల తలలు పగలగొట్టారని వారు తీవ్రంగా మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో పోలీసులు దరఖాస్తుల తేదీలను మార్చి మరీ బిఆర్ఎస్ కార్యకర్తలపై అటెంప్ట్ మర్డర్ కేసులు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు.వైరాలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు.ముఖ్యంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దౌర్జన్యం పెచ్చు మీరుతోందన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓటర్లను ప్రలోభపెట్టారని, తిగలబంజరలో గెలిచిన సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిస్తే బలవంతంగా కండువా కప్పి దౌర్జన్యం చేశారని విమర్శించారు.సర్పంచ్‌లను గౌరవించాల్సింది పోయి, బెదిరింపులకు గురిచేయడం సిగ్గుచేటన్నారు.ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో ఎన్నికల అనంతరం జింకలగూడెంలో బిఆర్ఎస్ కార్యకర్తలను టార్గెట్ చేసి కాంగ్రెస్ శ్రేణులు దాడులకు తెగబడ్డాయని,వీటన్నిటి వెనుక అధికార పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా ఉండాలి కానీ, కాంగ్రెస్ నాయకుల తాబేదార్లుగా వ్యవహరించడం మానుకోవాలని,బిఆర్ఎస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలు గురించి వారు మాట్లాడుతూ, సాగులో ఉన్న నిజమైన రైతులను ఇబ్బంది పెట్టకుండా, యూరియా కొరతను తీర్చడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. ఇకనైనా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అరాచకాలకు పాల్పడితే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బెదిరింపులకు మధిర ప్రజలు భయపడరని,అధికారం శాశ్వతం కాదు,ప్రజల పక్షాన బిఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుంది అని వారు స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు,ముదిగొండ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, వైరా నియోజకవర్గం నాయకులు ముత్యాల వెంకటాప్పరావు,పోట్ల శ్రీనివాస రావు,మధిర మండల రైతు నాయకులు చావా వేణుబాబు,చింతకాని మండల రైతు నాయకులు మంకెన రమేష్,మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు, చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు,ముదిగొండ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాము సిల్వరాజు,బోనకల్ బిఆర్ఎస్ నాయకులు వద్దే నరేష్,మధిర నియోజకవర్గ యువజన అధ్యక్షులు కోన నరేందర్ రెడ్డి, పిన్నెల్లి శ్రీనివాస్,కొదమూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొగ్గవరపు రాంబాబు, ఉద్యమకారులు గుండ్లపల్లి శేషగిరి రావు,నాయకులు చిట్టి మోతు రాంబాబు,మహమ్మద్ రఫీ,నెమలి కిషోర్,తదితర బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం..

గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుకడిసెంబర్ 12 న న్యూ ఢిల్లీ లో జరిగిన అఖిల భారత దళిత్ సమ్మిట్ లో రామగుండం ప్రాంతానికి చెందిన మాల మహానాడు అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి భారతీయ దళిత సాహిత్య అకాడమీ, న్యూ ఢిల్లీ వారిచే ,డి ఆర్ .బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డ్- 2025.అవార్డు ను ప్రదానం చేయడం జరిగింది.ఈ సందరాన్నే పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖనిలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి గారు పూల మాల మరియు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం హరీష్ రెడ్డి మాట్లాడుతూ... ఈ సమాజంలో పేరుకు పోయిన కుల వివక్ష పై పోరాటం చేస్తూ జాతి అభ్యున్నతికి పాటుపడుతున్న శ్రీహరి గారికి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో%గా%.బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి బొబ్బిలి సతీష్ మెరుగు చంద్రమౌళి మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీక ృష?, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ.అత్తరుదిన్. రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్,,యువరాజ్ నేత,ఉదయ్, శ్రీనివాస్ రావు,బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మన్నె వారి జలాల్ పూర్ శ్రీ శ్రీ శ్రీ మహాకాళి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే సర్పంచ్

తెలంగాణలో మహాకాళి మాత పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచనుంది

మహాచండి యాగంలో పాల్గొన్న భక్తులు

ఆధ్యాత్మిక భక్తిశ్రద్ధలతో భక్తి పాటలతో హోరెత్తిన మండప కేంద్రం

కాళీమాత శక్తి రూపం తిరుగుబాటుకు ప్రతీక

రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్న భక్త సంద్రోహం



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 28.** వెల్దుర్తి మండల పరిధిలోని మన్నె వారి జలాల్ పూర్ శ్రీ శ్రీ శ్రీ మహాకాళి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్థానిక సర్పంచ్ రంగి క ృష? (కిట్టు) స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలన్నారు అమ్మవారి క ృపతో అందరూ ఆయురారోగ్యాలతో గ్రామంలో రైతులందరూ పసిడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అన్నారు అమ్మవారి మహా చండీయాగంలో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక చింతనలో వెల్లువేరుస్తున్న జలాల్ పూర్ గ్రామం భక్తులందరూ ఆధ్యాత్మిక భక్తి శ్రద్ధలతో భక్తి పాటలతో హోరెత్తిన మండప కేంద్రం కాళీమాత శక్తి రూపం తిరుగుబాటుకు ప్రతీక తెలంగాణలో శ్రీ కాళీమాత పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచనుంది శ్రీ కాళీమాత యొక్క రూపం శక్తికి స ృష్టికి కాలానికి స్థితి లయలకు నిదర్శనం అమ్మవారి ప్రత్యేక రూపం కాళీమాత శివుని భార్యగా ఆది శక్తిగా పూజింపబడుతుంది అమ్మవారి ప్రత్యక్ష దైవరూపం తలపై తలల దండ చేతుల ఖడ్గం కపాలం భయంకరంగా కనిపించే భక్తులకు తోడుగా తల్లిగా ధైర్యమిస్తూ ప్రజలకు ఆయురారోగ్యాలను ఇస్తూ రైతులకు అన్నివేళలా ప్రజలకు కొండంత ధైర్యాన్నిస్తూ అమ్మవారి మహిమలతో భక్తులను ఎల్లవేళలా కాపాడుతుంది గ్రామంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నుండి యాగం జరగడానికి పూనుకున్న దాతలు ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ వెనుక సభ్యుల అండదండలతో వెన్నంటు ఉండి అమ్మవారి మహిమలతో ఆధ్యాత్మిక శోభగా మారనున్న మన్నె వారి జలాల్ పూర్ విగ్రహ రూపం తీరుతనలో అవతారం ఇచ్చినప్పటికీ శివుని శరీరంపై నిలబడినట్టు చిత్రీకరించబడుతుంది ఇది శక్తి పురుష శక్తి కలయికను చిహ్నంగా ప్రతిబింబిస్తుంది అమ్మవారికి బహురూపాలు ఉన్నప్పటికీ తక్షణకాలి దయగల రూపం వామ కాళీ భయంకరూపం కాళీమాత అవతారం నిలువెత్తు నిదర్శనం కాళికామాత చారిత్రక నేపథ్యంలో కాళీ ప్రస్తావనలు అగ్నిదేవుని నాలుకగా ఉన్న కాలక్రమేనా ఆమె స్వతంత్ర దేవతగా రూపుదిద్దుకుంటుంది రాక్షసుల నుండి ప్రపంచాన్ని రక్షించే మార్గంలో దుర్గాదేవి నుండి ఆమె శక్తిగా ఉదవేంచిందని భక్తుల నమ్మకం ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కావేరి సత్యనారాయణ నూతన సర్పంచులు మానేపల్లి సర్పంచ్ సోమప్ప పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# మత్తు మాయలో మునిగిపోతున్న యువత

## రాష్ట్ర భవిష్యత్తుకు మోగుతున్న ప్రమాద ఘంటికలు



మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ : రాష్ట్రవ్యాప్తంగా మత్తు పదార్థాల వినియోగం వేగంగా విస్తరిస్తుండటం తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. చదువే ఆయుధంగా, క్రమశిక్షణే లక్ష్యంగా ముందుకు సాగాల్సిన విద్యార్థులు, యువత మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలవుతూ తమ జీవితాలతో పాటు రాష్ట్ర భవిష్యత్తును కూడా అంధకారంలోకి నెట్టేస్తున్నారు. ఈ పరిస్థితి వ్యక్తిగత సమస్యగా కాకుండా, సమాజమంతా తక్షణమే స్పందించాల్సిన రాష్ట్రస్థాయి సమస్యగా మారింది.నగరాలు%--%గ్రామాలు అనే తేడా లేకుండా మత్తు పదార్థాల ప్రభావం విస్తరిస్తోంది. కళాశాలల పరిసరాలు, హాస్టళ్ల ప్రాంతాలు, పరిశ్రమల కేంద్రాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల సమీపాలు మత్తు పదార్థాల అక్రమ రవాణాకు అడ్డాగా మారుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు మాఫియా గ్యాంగులు యువత బలహీనతలను ఆసరాగా చేసుకుని సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా మత్తు వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయి.విద్యార్థులే లక్ష్యంగా మారుతున్న మత్తు మాఫియాతక్కువ ధరలు, తప్పుడు స్నేహాలు, సోషల్ మీడియా ద్వారా మాయ మాటలు చెప్పి యువతను మత్తుకు అలవాటు చేస్తున్న పరిస్థితి తీవ్రంగా కనిపిస్తోంది. ఒకసారి అలవాటు పడితే బయటపడలేని ఉచ్చు ఇది. చదువుపై ఆసక్తి కోల్పోవడం, మానసిక ఒత్తిడి పెరగడం, కుటుంబ కలహాలు, నేర ప్రవ ృత్తి వైపు మళ్లడం వంటి దుష్పరిణామాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.సమాజంపై పడుతున్న తీవ్ర ప్రభావంమత్తు పదార్థాల వినియోగం వల్ల రోడ్డు ప్రమాదాలు, చోరీలు, దాడులు వంటి నేరాలు పెరుగుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కుటుంబ వ్యవస్థ దెబ్బతింటోంది. తల్లిదండ్రుల ఆశలు చిద్రమవుతున్నాయి. యువత శక్తి ఉత్పాదక రంగాలకు కాకుండా విధ్వంసానికి దారి తీస్తోంది.ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం చర్యలు సరిపోతున్నాయా?రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు మరింత కఠినంగా ఉండాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అక్రమ మత్తు వ్యాపారులపై కఠిన శిక్షలు, నిరంతర తనిఖీలు, నిఘా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, మూలాల వరకూ వెళ్లి మాఫియాను కట్టడి చేయాలి.అవగాహనే అసలైన ఆయుధంమత్తు పదార్థాల నిర్మూలనకు చట్టాలతో పాటు అవగాహన అత్యంత కీలకం. పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సభలు, పట్టణ కాలనీల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. యువతను క్రీడలు, ఉద్యోగ నైపుణ్య శిక్షణ, సేవా కార్యక్రమాల వైపు మళ్లించాలి. తల్లిదండ్రులు పిల్లలపై నిఘా పెట్టడమే కాకుండా, స్నేహపూర్వకంగా వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.యువతకు పిలుపుయువతే రాష్ట్రానికి ప్రాణం. మీ జీవితం విలువైనది. మత్తు పదార్థాలు తాత్కాలిక ఆనందం మాత్రమే ఇస్తాయి, కానీ శాశ్వత నాశనం చేస్తాయి. మీ లక్ష్యాలను, మీ కుటుంబ ఆశలను గుమత్తు పదార్థాలపై పోరాటం ఒక్క రోజు కార్యక్రమం కాదు %--% ఇది నిరంతర సామాజిక ఉద్యమం కావాలి. ప్రభుత్వం, పోలీసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువత %--% అందరూ కలిసే ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి. అప్పుడే రాష్ట్రం ఆరోగ్యవంతమైన యువతతో బలమైన భవిష్యత్తును నిర్మించుకోగలదు.

# సింగరేణి కార్మికుల పరిస్థితులు సమస్యలు పట్టించుకోని అధికారులు



**,గోదావరిఖని మైన్స్ ఏరియా మన సాక్షి గొంతుక** తారీకు జరిగిన మెడికల్ బోర్డులో ఎన్నో ఇబ్బందులతో ఉన్న కార్మికులను అసీాట్ చేయక డ్యూటీ కి ఫిట్ చేసినందున అందులో 13 మందిని తీసుకొని మాజీ మంత్రులు హరీష్ రావు గారు కొప్పుల ఈశ్వర్ గార్లతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు క ృష? సెక్రటరీలు పెద్ది అన్వేష్ రత్నం అవినాష్ రెడ్డి మరియు బడికిల సమ్మయ్య ల ఆధ్వర్యంలో కలిసి వారి సమస్యలు తెలిపి వారికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది అందులో ఒక కాలు లేని వారు కళ్ళు సరిగా కనబడని వారు బైపాస సర్జరీలు చేసిన వారు కిడ్నీలు ఫెయిల్ అయి మూత్రం బ్యాగులు పట్టుకొని తిరిగేవారు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన వారు పక్షవాతం వచ్చినవారు మీరందరిని తీసుకెళ్లి వారి పరిస్థితి డైరెక్టర్ పా గారికి తెలియజేసి తప్పనిసరిగా వారిని మళ్లీ మెడికల్ బోర్డుకి పిలిచి అని ఫీడ్ చేసి వారి డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేయడం జరిగింది

# వడ్డెబోయిన ఈశ్వరమ్మకు జోహార్లు



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరురాలు వడ్డెబోయిన ఈశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వీరి దశదినకర్మ కార్యక్రమం పాతర్లపాడు గ్రామంలో వారి స్వగ ృహం నందు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు,సిపిఎం చింతకాని మండల కార్యదర్శి రాచబంటి రాము,బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ, సిపిఎం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వీరబాబు, బోనకల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండపనేని సుధాకర్ రావు,చిట్టోజి శ్రీనివాస్,ఈశ్వరమ్మ అల్లుడు మోర్ల శ్రీనివాసరావు తదితరులు హాజరై ఈశ్వరమ్మ చిత్రపటానికి పూలతో నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.



# ఆర్థిక సహాయం అందించిన

## ఉప సర్పంచ్ కొండబోయిన రాజు యాదవ్

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బుర్రి ఎల్లయ్య గుండెపోటుతో ఆదివారం మరణించారు.కాగా వారి దహన సంస్కారాల నిమిత్తం గ్రామ ఉపసర్పంచ్కొండబోయిన రాజు యాదవ్ రూ.5 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చీటూర్ కురుమ యువజన సంఘం అధ్యక్షుడుగా నోముల భాస్కర్ ఎన్నిక



**మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:**మండలంలోని చీటూర్ గ్రామంలో లింగాల ఘన్పూర్ మండల కురుమ యూత్ గౌరవ అధ్యక్షుడు నకీర్త వీరస్వామి ఆధ్వర్యంలో కురుమ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షుడిగా నోముల భాస్కర్,ప్రధాన కార్యదర్శిగా కేమిడి వీరస్వామి,ఉపాధ్యక్షులుగా నకిర్త భాస్కర్,ఐల రవీందర్,నకిర్త మణికుమార్ కోశాధికారిగా ఐల మధు,గౌరవ సలహదారులుగా ఐల రమేష్,ఐల వెంకటేష్ ప్రచార కార్యదర్శిగా ఐల వీరస్వామి,నోముల ప్రదీప్,నోముల ప్రశాంత్ సోషల్ మీడియా ఇన్చార్జిగా నోముల పవన్ కళ్యాణ్,ఐల రమేష్ కార్యవర్గ సభ్యునిగా కేమిడి మహేందర్,ఐల నవీన్ చేవెళ్లి అనిల్,నకీర్త మహేష్,నకిర్త రాజు,నోముల కరా?కర్,నోముల కమలాకర్ మరియు కురుమ సంఘ పెద్దలు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా కాంగ్రెస్ 140 వ ఆవిరావేదినోత్సవం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం భారత జాతీయ కాంగ్రెస్ 140వ ఆవిరావే దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..1885 డిసెంబర్ 28న ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని కొనియాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటమే కాకుండా, స్వతంత్ర భారత నిర్మాణంలో కాంగ్రెస్ పోషించిన పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. గాంధీ,నెహ్రూ వంటి మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని జగదీశ్వర్ రెడ్డి కోరారు.జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,చనమల్ల జగదీశ్వర్ రెడ్డి,జాల చిన్న సత్తయ్య యాదవ్,చనమల్ల యాదవ రెడ్డి,మరెడ్డి యాదగిరి రెడ్డి,కమతం జగదీశ్వర్ రెడ్డి,మేడి వెంకన్న,మండల కాంగ్రెస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నూతన సర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:** మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన మాల సంఘం అరుంధతి యూత్ ఎలక్షన్స్ లో నూతన యూత్ అధ్యక్షుడు గా బూర్గుల శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడు గా మేకల గిరి ని ఎన్నుకోవడం జరిగింది.

# 1995-96 ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి** యాచారం: రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-1996 బ్యాచ్కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జడ్పిహెచ్ఎస్ నంది వనపర్తి పాఠశాలలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మ ృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా స్కూలు గ్రౌండ్లో సంతోషంగా గడిపారు. పదో తరగతి పాసై 30 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో 1995-1996 బ్యాచ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ 140 వ ఆవిర్భావదినోత్సవం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం భారత జాతీయ కాంగ్రెస్ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..1885 డిసెంబర్ 28న ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని కొనియాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటమే కాకుండా, స్వతంత్ర భారత నిర్మాణంలో కాంగ్రెస్ పోషించిన పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. గాంధీ,నెహ్రూ వంటి మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జగదీశ్వర్ రెడ్డి కోరారు.జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,చనమల్ల జగదీశ్వర్ రెడ్డి,జాల చిన్న సత్తయ్య యాదవ్,చనమల్ల యాదవ రెడ్డి,మరెడ్డి యాదగిరి రెడ్డి,కమతం జగదీశ్వర్ రెడ్డి,మేడి వెంకన్న,మండల కాంగ్రెస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నూతన సర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని

## రామక ృషా?పూర్ ఎస్సై జి. రాజశేఖర్




**మన సాక్షి గొంతుక న్యూస్ రామక ృషా?పూర్**నూతన సంవత్సర వేడుకల పేరుతో అతిగా ప్రవర్తించినా, నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తప్పవని రామక ృష?పూర్ ఎస్సై జి రాజశేఖర్ గట్టిగా హెచ్చరిక చేశారు. డిసెంబర్ 31 రాత్రి పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత ఉత్సాహం పేరుతో చేసే విన్యాసాలు ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారుమద్యం తాగి వాహనం నడిపితే అంతే..డిసెంబర్ 31 సాయంత్రం నుంచే పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద నిరంతర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని ఎస్సై రాజశేఖర్ స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లు తేలితే ఏమాత్రం ఉపేక్షించకుండా అక్కడికక్కడే వాహనాలను జప్తు చేస్తామని, డ్రైవింగ్ లైసెన్స్లు రద్దు చేయాలని రవాణా శాఖకు సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు.డీజేలకు నో పర్మిషన్.. రోడ్లపై రచ్చ వద్దు..పట్టణ పరిధిలో ఎటువంటి డీజే సౌండ్ సిస్టమ్స్కు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. అధిక శబ్దాలతో ఇరుగు పొరుగు వారికి, వ ృద్ధులకు, రోగులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన కేసులు నమోదు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రహదారుల పైన మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిని వెంటనే అదుపులోకి తీసుకుంటామని హెచ్చరించారు.రేసింగ్లు చేస్తే క్రిమినల్ కేసులు:యువత బైక్లపై రేసింగ్లు చేయడం, సైలెన్సర్లు తొలగించి అతి వేగంగా రాష్ డ్రైవింగ్ ప్రయాణించడం వంటివి చేస్తే వాహనాలు సీజ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.న్యూ ఇయర్ వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎస్సై..జి.రాజశేఖర్ హెచ్చరించారు.

# జీఎస్టీ సంస్కరణలు దేశంలో విప్లవాత్మక మార్పుకు నాంది వెంకయ్య నాయుడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 28 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం క ృష?మోహన్ రావు రచించిన జీఎస్టీపై గ్రంథాన్ని హైదరాబాద్‌లోని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు నివాసంలో మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందఠరేగా వకుళాభరణం క ృష?మోహన్ రావును ఆయన అభినందించారు.జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలో మౌలికమైన, విప్లవాత్మక మార్పులకు నాంది పలికినవని వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, అభివ ృద్ధి అనే అంశాలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి జీఎస్టీ సంస్కరణలను విశ్లేషించిన తీరు ఈ గ్రంథానికి ప్రత్యేకతగా నిలిచిందని పేర్కొన్నారు.పన్నుల వ్యవస్థలో ఏకీకరణ ద్వారా దేశవ్యాప్తంగా ఒకే మార్కెట్ ఏర్పడిన విధానం, పారదర్శకత పెరగడం, పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కలగడం వంటి అంశాలను ఈ గ్రంథం స్పష్టంగా ప్రతిపాదించిందని తెలిపారు. కేంద్రం%--%రాష్ట్రాల మధ్య ఆర్థిక సమన్వయం బలోపేతం కావడంలో జీఎస్టీ పాత్రను కూడా ఈ రచన సమగ్రంగా వివరించిందని అభిప్రాయపడ్డారు.ఆర్థిక సంస్కరణలను కేవలం గణాంకాల పరంగా కాకుండా, ప్రజల జీవితాలతో అనుసంధానిస్తూ సామాజిక కోణంలో విశ్లేషించిన తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, విధాన నిరే?తలు మాత్రమే కాకుండా, సాధారణ ప్రజలకు కూడా జీఎస్టీపై అవగాహన పెంపొందించడంలో ఈ గ్రంథం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ గ్రంథాన్ని ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఆవిష్కరణ అనంతరం ఈ రచనకు లభించిన స్పందన జీఎస్టీ అంశంపై సమాజంలో ఉన్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అభిప్రాయపడ్డారు.వకుళాభరణం కృష?మోహన్ రావు మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణల ఉద్దేశ్యం, అమలు విధానం, ప్రజలపై వాటి ప్రభావాన్ని సుస్పష్టంగా ప్రజల ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ గ్రంథాన్ని రచించినట్లు తెలిపారు. తన రచనకు ఆశీస్సులు, ప్రోత్సాహం అందించిన వెంకయ్య నాయుడికి ఆయన క ృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ పోలీస్ శాఖలో కీలక మార్పులు..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 28 హైదరాబాద్ తెలంగాణ పోలీస్ శాఖలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జీహెచ్ఎంసీ పునర్విభజన నేపథ్యంలో మూడు పోలీస్ కమిషనరేట్ లలో మార్పులు చేశారు అధికారులు. మూడు కమిషనరేట్ లను 12 జోన్ లుగా విభజించారు.వాటిల్లో హైదరాబాద్ లో 6 జోన్ లు, సైబరాబాద్ లో 3 జోన్ లు, రాచకొండలో 3 జోన్ లు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ లో కలవనున్న శంషాబాద్, రాజేంద్ర నగర్ జోన్లు ఇక పై శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సైతం హైద్రాబాద్ కమీషనరేట్ లో భాగం కానుంది.హైదరాబాద్ లో 6 జోన్ లుచార్మినార్ జోన్గోల్కొండ జోన్ఖైరతాబాద్ జోన్రాజేంద్రనగర్ జోన్సికింద్రాబాద్ జోన్శంషాబాద్ జోన్సైబరాబాద్ కమిషనరేట్ లో భారీ మార్పులుశేరిలింగంపల్లి జోన్ .. శేరిలింగంపల్లిజోన్ లోకి మొయినాబాద్ నుంచి పటాన్ చెరు దాకాకూకట్ పల్లి జోన్ లోకి మాదాపూర్కుత్బుల్లాపూర్ జోన్రాచకొండ కమిషనరేట్ఎల్బి నగర్ జోన్మల్కాజిగిరి జోన్ఉప్పల్ జోన్పోలీస్ జిల్లాలుగా యాదాద్రి జిల్లా ఎస్పీ మహేశ్వరం జోన్ మారనున్నాయి. షాద్ నగర్ , చేవెళ్లను కలుపుతూ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ గా ఏర్పాటు చేసే యోచనలో తెలంగాణ పోలీస్ శాఖ ఉన్నట్లు తెలుస్తోంది.



## నూతన సర్పంచ్ మేడారం బీర్ పాల్ (బ్రహ్మని సన్మానించిన- మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్

రామగుండం పట్టణం. మన.సాక్షి. గొంతుక. నూతనంగా గెలిచినటువంటి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామం గ్రామంలోని నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ మేడారం వీరు పాల్ (బ్రహ్మ ) వారి పాలకవర్గాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ధరంపూరి శాసనసభ్యులు మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ కుమారు మాట్లాడుతూ ప్రజా సేవే అంకితం గ్రామ అభివృద్ధి మా దేయం అంటూ మా పార్టీ బలపరిచినటువంటి సర్పంచ్ అభ్యర్థులు వారి వారి గ్రామాల్లో గెలుపొందిన సందర్భంగా వారికి సన్మానం చేస్తూ, మీ గ్రామం అభివృద్ధి చెందాలంటే నేను మీకు తోడుగా ఉన్నానంటూ గ్రామంలో ఏ అభివృద్ధి పనులు ఉన్నాయో వాటికి సంబంధిత నిధులను మన పార్టీ పక్షాన ప్రభుత్వం పక్షాన మీకు అందిస్తూ మీ గ్రామాలను అభివృద్ధి దిశగా మీ వంతుగా ముందుకు తీసుకు వెళ్తానని మాట ఇవ్వడం జరిగిందని మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి మేడారం గ్రామ సర్పంచ్ మేడారం వీర్ పాల్ తన గ్రామం తరపున మంత్రికి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శంకర్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్కతల సురేందర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా పర్వేద గ్రామ సర్పంచ్ ఎన్కతల సురేందర్ గౌడ్ ఏకగీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఏకాభిప్రాయంతో ఆయనను సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు భారీ సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామస్థాయి నాయకులు పాలొని సురేందర్ గౌడ్ కు అభినందనలు తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా సర్పంచులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా సర్పంచుల సంఘాన్ని బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని సురేందర్ గౌడ్ స్పష్టం చేశారు.

## నేతాపురం గ్రామ సర్పంచ్ బాసిరెడి శ్రీనివాస్ రెడ్డికి పూలబోకె ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలం లోనినేతాపురం గ్రామ సర్పంచ్ బాసిరెడి శ్రీనివాస్ రెడ్డికి పూలబోకె ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నతదనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న మాట్లాడుతూ నేతాపురం గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని సర్పంచ్ బాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కోరడం జరిగింది... అదేవిధంగా రాబోయే కాలంలో నా వంతు సహకారం కూడా వుంటుందని చెప్పిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,నేతాపురం ఉప సర్పంచ్ బొల్లిగొర్ల అంజయ్య యాదవ్,సీనియర్ నాయకులు బాసిరెడ్డి సైదిరెడ్డి,చామల మధుసూదన్ రెడ్డి,కోడుమూరు వెంకటరెడ్డి,బుసిరెడ్డి మట్టా రెడ్డి,బిపిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్,షేక్ అబ్దుల్ కరీం, మునగాల సైదయ్య,చామల జయంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు...




## నూతన సర్పంచులను సన్మానించిన గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన గుర్రంపోడు మండల కేంద్ర సర్పంచ్ జాల యాదయ్య యాదవ్,పిట్టలగూడెం సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి లను ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రావుల వెంకటనారాయణ గౌడ్, అధ్యక్షులు ఎడవల్లి రమేష్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు వద్దిరెడ్డి శివారెడ్డి,దాము యాలాద్రి, పోలేపల్లి శేఖర్ లు ఘనంగా శాలువాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ ..తమ గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మండల ప్రజలకు తెలియజేయడానికి ప్రెస్ క్లబ్ సభ్యులు సహకరించాలని కోరారు.

## నన్ను గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:తనపై నమ్మకం ఉంచి సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన గుర్రంపోడు మండల కేంద్ర ప్రజలకు,ఓటర్లకు మరియు కార్యకర్తలకు సర్పంచ్ జాల యాదయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు,అండగా నిలిచిన మహిళలకు మరియు ప్రతి ఓటరుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,మండలకేంద్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను.ప్రజలకు ఏ కష్టం వచ్చినా,ఏ సమస్య ఉన్నా నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను"అని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.మండలకేంద్రంలోని సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తానని,అందరి సహకారంతో గుర్రంపోడును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మద్దతుదారులు పాల్గొన్నారు.



## పోచంపల్లి సర్పంచ్ ను సన్మానించిన బుసిరెడ్డి పాండురంగా రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ గా గెలుపొందిన గుండెబోయిన కళావతి సత్యనారాయణ ముదిరాజ్ ను ఆదివారం పోచంపల్లి గ్రామంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శాలువాతో సన్మానించారు.అనంతరం పోచంపల్లి గ్రామపంచాయతీ వర్కర్ కు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి ఉప సర్పంచ్ మరిపెద్ది పిచ్చమ్మ గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నిమ్మల అంజి రెడ్డి,వార్డు సభ్యులు సోమ లింగయ్య జయమ్మ,గట్టుపల్లి విజయపాల్ రెడ్డి,మాచిన సత్తిరెడ్డి,మరిపెద్ది సత్తిరెడ్డి,మరిపెద్ది పృథ్వి రాజ్ రెడ్డి,పూల సైదులు,పూల రవి, చామల మధుసూదన్ రెడ్డి, పోచంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం అధ్యక్షుడికి శుభాకాంక్షలు



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన సర్పంచ్ ఇజ్జగిరి రాములు కు మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామాలలో సమస్యలను పరిష్కరించడానికి ఆ గ్రామాల యొక్క సర్పంచ్లతో కలిసి తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ నుండి నిధులు తీసుకొచ్చి గ్రామాలలో డ్రైనేజీ ,సిసి రోడ్లు, నీటి సౌకర్యం, రోడ్డు మార్గాలు కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సర్పంచులకు ప్రత్యేక నిధులు మంజూరు అవుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బచ్చన్నపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఇజ్జగిరి రాములు



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండల కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఇజ్జగిరి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వాంతి లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామ సర్పంచ్‌తో కలిసి పనిచేస్తూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. సర్పంచుల సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు అల్వాల నర్సింగరావు, జెర్రిపోతుల రాజు, నాయకులు బాలకిషన్ గౌడ్, గొడుగు కమలాకర్, చిక్కుడు కృష్ణ, పరిదే శ్రీనివాస్, మల్లయ్య, ఈదులకంటి వెంకటరెడ్డి, దాత్రపు నరేష్, జంగిలి స్వామి తదితరు పాల్గొన్నారు.

# 15 మంది సర్పంచుల తీర్మానంతో సర్పంచుల పోరం అధ్యక్షుడి ఎన్నిక



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, మండల కోఆర్డినేటర్ గా ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఎండి ఫిరోజ్ సర్పంచ్ ఎన్నికలలో పోచ్చన్నపేట గ్రామంలో సర్పంచిగా గెలుపొంది విజయ డంక మోగించడంతో వారిపై నమ్మకంతోబచ్చన్నపేట మండలం సర్పంచుల పోరం అధ్యక్షుడిగా సర్పంచ్ ఎండి ఫిరోజ్ ను 15 మంది బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల ఏకగ్రీవ తీర్మానంతో, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, రానున్న ఎన్నికలలో ఇదే బిఆర్ఎస్ పార్టీ జోష్ ను కొనసాగిస్తూ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ లింగంపల్లి సర్పంచ్ మద్దికుంట రాధా, ఇర్రి రమణారెడ్డి, బొడిగం చంద్రారెడ్డి, గంగం సతీష్ రెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, మూసిని రాజు, కోనేటి స్వామి, పరిదే మల్లేష్, లక్ష్మణ్ గౌడ్, అజీమ్, జూకంటి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచులను సన్మానించిన మండల మహిళ అధ్యక్షురాలు..

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** కాంగ్రెస్ పాలనలో ప్రజా పాలన ప్రభుత్వం నడుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అమ్రాజ్ భాగ్యలక్ష్మి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ నాగారం సర్పంచ్ ఇజ్జగిరి రాములు, ఇటుకలపల్లి సర్పంచ్ రాజు లను శాలువలతో సన్మానించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని కోరారు. ఇంద్రమ్మ పాలనలో రేవంతన్న నాయకత్వంలో జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వాంతి, జనగామ నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలలో సర్పంచులు ప్రజాపాలన నిర్వహించి నిరుపేదల అభివృద్ధికి కృషి చేయాలని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, దాతరపునరేష్, ఇప్ప శ్రీధర్ రెడ్డి,కనకయ్య ,జంగిడి సిద్ధులు, కొండయ్య, నక్కవానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు కాన్రాజ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు....



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా ,బచ్చన్నపేట గ్రామం ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ లో సరోజినీ కంటి హాస్పిటల్ వారు బచ్చన్నపేట పేట సర్పంచ్ అల్వాలా నర్సింగ రావు ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది చుక్కల మందు టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది.సర్పంచ్ నర్సింగ రావు మాట్లాడుతూ జనగామ శ్రీ సరోజినీ కంటి పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇవ్వడం వచ్చినా పేషంట్లకు కంటి చూపుకు సంబంధించిన జాగ్రత్తలు చెప్పడం మరియు ఈ క్యాంప్ ద్వారా 500 కు పైగా చూపించుకున్నారని తెలుపుతూ ఇలాంటూ హాస్పిటల్ వారు ముందుకొచ్చి పేదవారికి వైద్య అందించాలని వారు కోరారు వారికీ కావలసిన సహాయ సహకారాలు అందిస్తాము అని ఈ క్యాప్ పెట్టిన సరోజినీ హాస్పిటల్ వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు .ఈ కార్యక్రమం లో రెండొ వార్డు సభ్యుడు కర్రె ప్రశాంత్, తొమ్మిదోవా వార్డ్ నెంబర్ దేవర కొండా మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.